


నేడు జగనన్న తోడు లబ్ధిదారుల ఖాతాలకు జమ : కలెక్టర్


ప్రజాశక్తి- తిరుపతి టౌన్: ఈనెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి చిరువ్యాపారులకు, సాంప్రదాయ చేతివత్తుల వారికి జగనన్న తోడు పథకం ద్వారా పెట్టుబడి అవసరాల కోసం రుణం తీసుకుని బ్యాంకులకు సకాలంలో చెల్లించిన వారికి ప్రభుత్వం వడ్డీ జమ కార్యక్రమంలో భాగంగా జగనన్న తోడు 7వ విడత 'వడ్డీ రీయింబర్స్మెంట' లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయనున్నారని జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న తోడు వడ్డీని కంప్యూటర్ బటన్ నొక్కి జమ చేసే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్ విసి హాల్ నుండి ఉదయం 11 గంటలకు వీక్షించే విధంగా ఏర్పాటు చేశామన్నారు. డిఆర్‌డిఏ ద్వారా గ్రామీణ మరియు మెప్మా ద్వారా పట్టణ ప్రాంతాల చిరువ్యాపారులు తీసుకున్న రుణాలకు గాను జిల్లాలో 23,201 మంది చిరువ్యాపారులకు రూ.47,86,155లు వడ్డీ రీయింబర్స్మెంట్ లబ్ధి కలగనున్నదని తెలిపారు.

జానపదం కదిలింది.. కలెక్టరేట్ అదిరింది..

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కాళ్ళకు గజ్జలు, చేతిలో డప్పులు కోలాట కర్రలు, చెక్క భజన చెక్కలతో పిల్లన గ్రోవులతో పల్లెల నుండి జానపద కళాకారులు చిత్తూరు కలెక్టరేట్‌కు చేరుకున్నారు. జానపద వృత్తి కళాకరుల సంఘం పిలుపు మేరకు సోమవారం భారీ సంఖ్యలో కలెక్టరేట్‌కు చేరుకున్న జానపద వృత్తికళాకారులు సాంప్రదాయ జానపద కళళలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందంటూ నినదించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చిన్న చిన్న వృత్తులతో పాటు జానపద కళళ పట్ల మక్కువతో చెక్క భజనలు, పండరి భజనలు, కులుకు భజనలు, కోలాటం, పిల్లన గ్రోవి సాంప్రదాయ గ్రామీణ నృత్యాలు, పాటలు నేర్చుకొని సాంప్రదాయ జానపదానికి జీవం పోస్తున్న కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు, పింఛన్లు మంజురు చేయడంతో పాటు స్థానికంగా నిర్వహించి ఏ కార్యక్రమమైనా.... జానపద కాళాకారులకు అవకాశం కల్పించడంతో పాటు ప్రముఖ్య పుణ్యక్షేత్రాలు టిటిడి, కాణిపాకం, శ్రీకాళహస్తి ఇతర దేవాలయాల్లో నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో తమ కళళను ప్రదర్శించేందుకు అవకాశం కల్పించాలంటూ సోమవారం కలెక్టర్ ఎదుట తమ కళలను ప్రదర్శించారు. అనంతరం జానపద కళాకారుల సమస్యలపై జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జానపద వత్తి కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు మురళి మాట్లాడుతూ జిల్లాలో రోజురోజుకీ జానపద కలలు కనుమరుగవుతున్నాయని వాటిని కాపాడాల్సిన పాలకులు అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. సంఘం ఆధ్వర్యంలో గతంలో అనేక పోరాటాలు చేసిన ఫలితంగా గుర్తింపు కార్డులు ఇస్తామని హామీ ఇచ్చి కూడా ఇప్పటివరకు గుర్తింపు కార్డులు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. స్థానికంగా ఉన్న ఆలయాల్లో స్థానిక కళాకారులకు అవకాశం కల్పించి కళాకారుల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కళాకారులకు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల పనులు చేసుకుంటూ కలలను ప్రదర్శిస్తున్న కళాకారుల నిర్లక్ష్యం చేయడం సరైందికాదన్నారు. కళాకారుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను పెంచుతున్న జానపద వత్తి కళాకారుల సమస్యలను పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి హైటెక్ కళాకారులు కావాల్సి వస్తుందని నిజమైన కళాకారులు జానపద కళాకారులే అని గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. కళాకారులు ఎవరూ గొంతెమ్మ కోరికలు కోరడం లేదని గతంలో ఇచ్చిన హామీలు ప్రకారమే కళాకారుల సమస్యలను పరిష్కారం చేసే దిశగా అధికారులు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. కళాకారుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సిఐటియు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జిల్లాలో ఉన్న 50 రకాల కళలు నేడు కేవలం 15 మాత్రమే ఉన్నాయంటే వీరిపై ఎంత నిర్లక్ష్యధోరణ వ్యవహరిస్తున్నదో అర్థం చేసుకోవచ్చున్నారు. ఇప్పటికైనా జిల్లాల అధికారులు స్పందించి జిల్లాలో ఉన్న జానపద కళాకారులకు అందరికీ గుర్తింపు కార్డులు ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈసమస్యలు పరిష్కారం కాకపోతే పోరాటం ఉధతం చేస్తారని హెచ్చరించారు. వేలాది మంది కళాకారులు కలలను ప్రదర్శిస్తున్న జిల్లా అధికారులు కనీసం వారిని పలకరించకపోవడం సిగ్గుచేటు అన్నారు. జానపద నత్య కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు రామచంద్ర, జిల్లా కార్యదర్శి రవికుమార్, గౌరవాధ్యక్షులు సురేంద్రన్‌లతోపాటు వేలాది మంది కళాకారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు మురళి



రాజ్యాంగ హక్కులను కాలరాయడం పోలీసులకు తగదు

- శ్రీకాళహస్తి సిఐ అంజూ యాదవ్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి
- తిరుపతి ఎస్పీకి ఫిర్యాదు చేసిన పవన్ కళ్యాణ్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: రాజ్యాంగ హక్కులను కాలరాయడం పోలీసులు తగదని, శ్రీకాళహస్తిలో ఇటీవల శాంతియుతంగా నిరసన తెలుపుతున్న జనసేన కార్యకర్త సాయిపై సీఐ అంజూ యాదవ్ దాడిచేసి కొట్టడం శోచనీయమని, ఈ ఘటనపై విచారణ జరిపి, సీఐ పై చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తిరుపతి ఎస్పీ పరమేశ్వరరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఇటీవల శ్రీకాళహస్తి జనసైనికుడు కొట్టే సాయి శాంతియుతంగా నిరసన తెలియజేస్తుంటే ఒకటో పట్టణ సీఐ అంజూ యాదవ్ విచక్షణారహితంగా ప్రవర్తించి, దాడి చేసిన ఘటనపై పవన్ కళ్యాణ్ అప్పుడే ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విధితమే. జన సైనికుడికి మద్దతుగా తానే స్వయంగా తిరుపతికి వచ్చి పోలీసులతో మాట్లాడుతానని ప్రకటించాడు. అందులో భాగంగా సోమవారం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆయన రోడ్డు మార్గం మీదుగా ప్రకాశంరోడ్డు లోని ఎస్పీ కార్యాలయానికి చేరుకొని సుమారు అర్ధగంట పాటు ఎస్పీతో ఈ ఘటనపై చర్చించారు. సిఐ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ పార్టీ నాయకుడు నాదెండ్ల మనోహర్‌తో కలిసి ఎస్పీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని, అది ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని ప్రజలు తమ సమస్యల మీద, ప్రభుత్వ విధానాల మీద బహిరంగంగా తమ నిరసనను శాంతియుతంగా తెలియజేయవచ్చు అన్నారు. క్రమశిక్షణగా నిరసన తెలిపే ప్రజలకు పోలీసులు తగు విధమైన రక్షణ ఇవ్వాలి, అంతేతప్ప ఇష్టానుసారంగా వ్యవహరించి, దాడులు చేసి, భయభ్రాంతులకు గురిచేసే అధికారం పోలీసులకు లేదని హెచ్చరించారు. జనసైనికుడు కొట్టేసాయి శాంతియుత పద్ధతిలో నిరసన వ్యక్తం చేస్తున్న సమయంలో సీఐ అంజు యాదవ్ చేసిన దాడి ఉపేక్షించరానిదన్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు విచారణ చేసి సిఐ పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో పోలీసులు రాజ్యాంగానికి విధేయులుగా పనిచేయాలి తప్ప, పార్టీలకు కాదని సూచించారు. పోలీసులకు జనసేన పార్టీ అన్ని వేళల సహకరిస్తుందన్నారు. పోలీసులు సైతం చట్టాలను, నిబంధనలను పాటించాలన్నారు. దీనిపై స్పందించిన ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి విషయాన్ని ఉన్నత అధికారుల దష్టికి తీసుకెళ్తామని, ఇప్పటి సిఐకి చార్జి మెమో ఇచ్చామని, ఆమె సమాధానం తర్వాత శాఖాపరమైన చర్యలు ఉంటాయన్నారు. అనంతరం రోడ్డు మార్గాన ప్రజలకు అభివాదం చేస్తూ రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న పవన్ కళ్యాణ్ అక్కడ మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేస హక్కుప్రజలకు ఉందని సుప్రీంకోర్టు సైతం సూచించిందని గుర్తుచేశారు. దాన్ని క్షేత్రస్థాయిలో పోలీసులు ఆచరించాలన్నారు. పార్టీ ఆవిర్భావ సభ మచిలీపట్నంలో నిర్వహించినప్పుడు 6 నుంచి 7 లక్షల మంది జనం హాజరయ్యారని, వారంతా క్రమశిక్షణతోన మెలిగారని గుర్తుచేశారు. తాము పోలీసులకు పూర్తిస్థాయి గౌరవిస్తామని, పోలీసులు సైతం ప్రజాసమస్యలపై పోరాడే జనసైనికులకు సహకరించాలని కోరారు. అడ్డగోలుగా ప్రజాహక్కులను కాలరాస్తే మాత్రం ఊరుకునేది లేదన్నారు. నేడు కొట్టే స్థాయికి జరిగినట్లే రేపు మరొకరికి జరగవచ్చని, దీనిపై రాష్ట్ర మానవ హక్కుల సంఘం కూడా వేగంగా స్పందించి, సుమోటోగా కేసు తీసుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చిలకం మధుసూదన రెడ్డి, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, కిరణ్ రాయల్, రాజారెడ్డి, కోటా వినుత, రాందాస్ చౌదరి, కళ్యాణం శివ శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఎస్పీ పరమేశ్వర రెడ్డితో మాట్లాడుతున్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్



సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి నగరంలో అభివద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తూ, ఇన్నర్ రోడ్లను, కాలువలను ఆధునికరిస్తున్నామని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి నగరంలోని 41వ డివిజన్ వరదరాజ నగర్లో రెండు సిసి రోడ్లను ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్, కమిషనర్, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణలు ప్రారంభించారు. ఈ సంధర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ గత పది రోజులుగా నిత్యం తిరుపతి నగరంలో అంతర్గత రహదారులను ఆధునికరించి, కొత్తగా సిసి రోడ్లుగా ప్రారంభించడం జరుగుతున్నదని అన్నారు. 41వ డివిజన్ వరదరాజ నగర్లో సోమవారం 40లక్షలతో నిర్మించిన రెండు సిసిరోడ్లను ప్రారంభించడం జరిగిందని, త్వరలో మరికొన్ని రహదారులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో 41వ డివిజన్ కార్పొరేటర్ స్రవంతి, డివిజన్ అధ్యక్షులు రాజేష్, ఎస్ఈ మోహన్, ఎంఈ వెంకట్రామిరెడ్డి, డీఈ గోమతి తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలపై

18న డిఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 18వ తేదీన మంగళవారం డిఎంహెచ్ఓ కార్యాలయం వద్ద ఏపీ ఆశావర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ధర్నాలు రాష్ట్రంలోని అన్ని జిల్లా డీఎంహెచ్ఓ కార్యాలయాల వద్ద జరుగుతాయని తెలిపారు. ఆశా వర్కర్లకు పనిభారం విపరీతంగా పెరిగిందని ఆరోపించారు. తమకు సంబంధం లేని అనేక పనుల్ని బలవంతంగా చేయిస్తున్నారని విమర్శించారు. ప్రతిరోజు సచివాలయాల్లో కూర్చోబెట్టడం, ఆన్లైన్ పనులు చేయమని ఒత్తిడి చేయడం, వేధింపులకు గురిచేయడం సర్వసాధారణంగా మారిపోయిందని అన్నారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ తిరుపతిలోని డీఎంహెచ్ఓ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం 11 గంటలకు భారీ ధర్నాను నిర్వహించనున్నామని తెలిపారు. జిల్లాలోని ఆశా వర్కర్లు ధర్నాకు పెద్ద ఎత్తున తరలిరావాలని మురళి కోరారు.

ప్రాచ్యపరిశోధన సంస్థలు సందర్శించిన

మహిళా వర్సిటీ తెలుగు విద్యార్థులు



ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ప్రాచ్య పరిశోధన సంస్థను శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగు విభాగం విద్యార్థినులు, ఆచార్యులు సోమవారం సందర్శించారు. ప్రాచ్యపరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ పిసి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగు, చరిత్ర, ఆర్కియాలజీ చదువుతున్న విద్యార్థులకు ఈ ప్రాంతీయ పరిశోధనసంస్థ ఎంతో ఉపయోగకరమైన సమాచారాన్ని అందిస్తుందన్నారు. క్రీస్తుశకం 15,16 శతాబ్దం నాటి తాళపత్ర గ్రంధాల గురించి, లిపి పుట్టు, పూర్వపరాలు లిపిలో జరిగిన మార్పులు తాళపత్ర గ్రంథాలు ఏవిధంగా తయారు చేశారు, వాటి గురించి పూర్తి సమగ్రమైన సమాచారం ఇక్కడ పూర్తిగా భద్రపరిచిన ఉంచారని తెలుసుకోవచ్చు అన్నారు. తాళపత్ర గ్రంధాలను మొదటిగా సేకరించిన సేకరించి భారతదేశ సంపద నిలిపిన వారు ఆచార్య సిపి బ్రౌన్ అని కొనియాడారు. ఈ పరిశోధన సంస్థ ద్వారా ఆచార్య రాళ్లపల్లి అనంత కష్ణశర్మ, ఆచార్య వేటూరి ప్రభాకర్‌శాస్త్రిలు తిరుమల తిరుపతి దేవస్థానం సహాయ సహకారాలతో తాళపత్ర గ్రంధాలను సేకరించి, విశ్లేషించి, పరిష్కరించి ముద్రించడానికి విశేషమైన కషి చేశారని వెల్లడించారు. ప్రాచీన తాళపత్ర గ్రంధాలను ఎల్లప్పుడూ మిత్రుని వలె పరామర్శిస్తూ ఉండాలన్నారు. ఇక్కడ భద్రపరిచిన తాళపత్ర గ్రంధాలు విధానం, సిబ్బంది పనితీరుని వివరించారు. మహిళా వర్సిటీశాఖ అధ్యక్షులు ఆచార్య కె.మధుజ్యోతి, డాక్టర్ వై.సుభాషిని, డాక్టర్ డి.యువశ్రీ, డాక్టర్ బి.లక్ష్మీ ప్రియ, ప్రాచ్య పరిశోధన కేంద్రం సిబ్బంది, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఏపీఎస్ ఆర్టీసీకి వంద 'ఓలెక్ట్రా' బస్సులు

తిరుపతి నుంచి తిరుమలకు 50 బస్సులు
ప్రారంభించిన ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ)కి ఎలక్ట్రిక్ బస్సుల తయారీలో అగ్రగామి సంస్థ ఓలెక్ట్రా గ్రీన్‌టెక్ వంద బస్సులను సరఫరా చేసింది. ఇప్పటికే 88బస్సులను ఆర్టీసీకి ఓలెక్ట్రా అందించింది. మిగిలిన 12 బస్సులను సోమవారం అందజేసింది. ఈ 12 బస్సులను అన్నమయ్య జిల్లా మదనపల్లి నుంచి తిరుపతికి ఆర్టీసీ నడపనుంది. వీటిని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ ఏ.మల్లికార్జునరెడ్డి మదనపల్లి ఆర్టీసీ డిపోలో సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. ఏపీఎస్ఆర్టీసీకి వంద ఎలక్ట్రిక్ బస్సులను సరఫరా చేసేందుకు ఓలెక్ట్రా ఒప్పందం చేసుకుంది. అందులో భాగంగా దశలవారీగా బస్సులను సరఫరా చేసింది. చివరిగా 12 బస్సులను అందజేసింది. దీంతో ఏపీఎస్ఆర్టీసీతో 100 బస్సుల సరఫరాకు ఓలెక్ట్రా చేసుకున్న ఒప్పందం పూర్తి చేసింది. ప్రస్తుతం 50 ఓలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సులు తిరుపతి నుంచి తిరుమలకు నడుస్తున్నాయి. తిరుమల నుంచి రేణిగుంట విమానాశ్రయానికి 14 బస్సులు, కడప నుంచి తిరుపతికి 12 బస్సులు, నెల్లూరు నుంచి తిరుపతి 12 బస్సులు నడుస్తున్నాయి. తాజాగా మదనపల్లి నుంచి తిరుపతి 12 బస్సులు సోమవారం నుంచి నడుస్తున్నాయి. ఇవన్నీ అత్యాధునిక సదుపాయాలున్న ఏ సి బస్సులే.

మదనపల్లి తిరుపతి మధ్య రోజుకు ఐదు వేల కిలోమీటర్లు ఓలెక్ట్రా బస్సులు ప్రయాణిస్తాయి. కడప- తిరుపతి, నెల్లూరు - తిరుపతి, మదనపల్లి - తిరుపతి మార్గాల్లో అంటే మూడు ఇంటర్సిటీ రూట్స్?లో ఓలెక్ట్రా బస్సులు ఆంధ్రప్రదేశ్‌లో ప్రయాణికులకు అందుబాటులో ఉన్నాయి. ఇవికాకుండా తిరుపతి, తిరుమల, తిరుమల రేణిగుంట విమానాశ్రయాల మధ్య కూడా ఓలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి. తిరుమలను సందర్శించే భక్తులసేవలో 10 బస్సులు నిమగ్నమై ఉన్నాయి. ఇవి తిరుమల భక్తులకు ఉచితంగా సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. తిరిగే సమయంలోనే తనకు అవసరమైన శక్తిని పునరుత్పత్తి చేసుకునే సామర్థ్యం ఉన్న 88 ఓలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సులు ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్?లో 1.4కోట్ల కిలోమీటర్లు ప్రయాణించాయి. ఇంధనపరంగా 35లక్షల లీటర్ల డీజిల్ ఆదా చేశాయి. కాలుష్య నియంత్రణలో కూడా ఈ బస్సులు కీలకంగా వ్యవహరిస్తున్నాయి. ఇప్పటి వరకు 9,100 టన్నుల కర్బన ఉద్గారాలను ఓలెక్ట్రా బస్సులు నియంత్రించాయి.

ఈ నెలాఖరుకు శ్రీనివాస సేతు సిద్ధం కావాల్సిందే: కమిషనర్



ప్రజాశక్తి- తిరుపతి టౌన్

తిరుపతి శ్రీనివాస సేతు తుది దశ పనులను ఈ నెలాఖరు లోపల ఖచ్చితంగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్, తిరుపతి స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ ఎండి హరిత ఆదేశాలు జారీచేశారు. తిరుపతి స్మార్ట్ సిటీ అధికారులతో సోమవారం సాయంత్రం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ తిరుపతిలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీనివాస సేతు మూడు దశల్లో పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావడం జరిగిందని, తుది దశ పనులు రైల్వేబ్రిడ్జి వద్ద జరుగుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ ఆ పనులను వెంటనే ఈ నెలాఖరు లోపల పూర్తిచేసి రేపు నెల మొదటి వారంలో జరిగే ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాల్సిందిగా తెలిపారు. అదేవిధంగా శ్రీనివాస సేతుపై ఆకర్షణియమైన లైటింగ్లు ఏర్పాటు చేయాలని, చక్కని సుందరీకరణ పెయింటింగ్స్ వేయించాలన్నారు. సమావేశంలో స్మార్ట్ సిటి జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మున్సిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఆఫ్కాన్ సంస్థ ప్రతినిధి స్వామి, ఏయికామ్ ప్రతినిధి బాలాజీ పాల్గొన్నారు.

రహదారుల్లో ప్రతి లైట్ వెలగాల్సిందే : కమిషనర్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

నగరంలోని రహదారులపై వున్న ప్రతి లైట్ వెలగాల్సిందేనని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత స్పష్టం చేశారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, అర్జీలు స్వీకరించే కార్యక్రమంలో కమిషనర్, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ అర్జీలను స్వీకరించారు. తిరుపతి నగరంలోని నగరపాలక సంస్థకు చెందిన పార్కులకు వచ్చే పిల్లలు, పెద్దలు తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఆ పార్కులో మంచినీరును ఏర్పాటు చేయాలని తెలియజేయగా కమిషనర్ స్పందిస్తూ తాగునీరు అవసరమే గనుక ఏర్పాటు చేయిస్తామని అన్నారు. నగరంలో రోడ్లపై వున్న లైట్లు ఏవైనా పాడైపోయితే గుర్తించి ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయడమో, లైట్లు మార్చడమో చేసి వెలిగించాల్సిందేని అన్నారు. ముఖ్యంగా ప్రధాన రహదారులుపై, సర్కిల్ల వద్ద వున్న లైట్లపై నిరంతరం పర్యవేక్షణ ఉండాల్సిందేనని, నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవడం చేస్తామన్నారు. సోమవారం డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి 10, స్పందన అర్జీలు 26 రావడంతో, కమిషనర్ హరిత ఐఏఎస్ స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి త్వరగా కషి చేస్తామన్నారు. పెద్దకాపు లేఅవుట్ ప్రాంతంలో భూగర్భ విద్యుత్ లైన్ కోసం రోడ్డును త్రవ్వేసి తిరిగి పూడ్చలేదని, కొర్లగుంటలోని తమ పక్కింటి వారు పెంచుతున్న చెట్టు వలన తమ గోడలు బీటలు వారుతున్నాయని, బొంతాలమ్మ గుడి వద్ద మెయిన్ ఎంట్రన్స్ రోడ్డులోకి ఎంటర్ అవ్వాలంటె ఇబ్బందిగా వుందని, అక్కడ కొంచెం రోడ్డు మరమ్మతులు చేయించాలని, కొర్లగుంట మెయిన్ రోడ్డులో నిర్మించిన డ్రైన్ కింద భాగంలో సిమెంట్ ప్లాస్టింగ్ చేయలేదని, అక్కడే కొత్తగా నిర్మించిన కాలువపై మూత ఏర్పాటు చేయాలని, ఇళ్ళ కోసం గతంలో డబ్బులు చెల్లించినా ఇంత వరకు ఇళ్ళు రాలేదని, కనుక తమ డబ్బులు తిరిగి చెల్లించాలని కొంత మంది ప్రజలు విజ్ఞప్తి, కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజి సమస్యలపై పిర్యాధులు రావడంతో అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకి, అదేవిధంగా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సునీత, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికష్ణ, రెవెన్యూ అధికారులు కెఎల్.వర్మ, సేతుమాధవ్, సెక్రటరీ రాధిక, ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు రెడ్డి, బాలసుబ్రమణ్యం, డీఈలు రవీంద్రరెడ్డి, సంజీవ్ కుమార్, దేవిక, గోమతి, మహేష్, నరేంద్ర, ఆర్ఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.


బంగ్లాదేశ్‌లోని బీడ్ ఫౌండేషన్‌తో

మహిళా వర్సిటీ ఎంఓయూ



ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పోషకాహారం అంశంలో మహిళా వ్యవస్థాపకతపై పనిచేయడానికి బంగ్లాదేశ్‌లోని బిడ్ ఫౌండేషన్‌తో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు మహిళా వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.రజిని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లోని బిగ్ ఫౌండేషన్ అంతర్జాతీయ సంస్థలతో కలిపి న్యూట్రిషన్ ఉమెన్ ఎంటర్ప్రియర్షిప్ అభివద్ధి కోసం పనిచేస్తున్న సంస్థ అని అన్నారు. బంగ్లాదేశ్ ప్రభుత్వం ఉన్నతాధికారులతో చర్చించిన అనంతరం బిడ్ ఫౌండేషన్‌తో అవగాహన ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. బంగ్లాదేశ్లో మహిళల కోసం ప్రత్యేకంగా ఇంకుబేషన్ సెంటర్లను ఏర్పాటు చేసేందుకు శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మెంటార్‌గా గుర్తించేందుకు ఎస్ఎంఈ ఫౌండేషన్, బీసీసీ రెండు ఆసక్తిని వ్యక్తం చేశాయని వివరించారు. గ్రామీణ మహిళ పారిశ్రామికవేత్తలు తమ అనుభవాలను ఈ బందంతో పంచుకుంటున్నారన్నారు. డాపోడీల్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీని కూడా సందర్శించిందని ద్వైపాక్షిక విద్యా సహకారం అధ్యాపకుల మార్పిడి ప్రోత్సహించడానికి రెండు సంస్థలు ఎంఓయు కుదుర్చుకోవడానికి అంగీకరించాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ వ్యవహారాల డీన్ ఆచార్య పి.విజయలక్ష్మి, పరిశోధన అభివద్ధి కేంద్రం డైరెక్టర్ ఆచార్య ఆర్.ఉష, ఎన్జీవో ప్రతినిధులు బిడ్ సంస్థ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్‌కె.బాబు జన్మదినం



ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు 12వ వార్డు కార్పొరేటర్ ఎస్కే బాబు 57వ జన్మదిన సందర్భంగా పలువురు పెద్దఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలలో అభిమానులు కేక్ కటింగ్, ప్రభుత్వ ఆసుపత్రి ఇతర ప్రాంతాలలో అన్నదానం చేశారు. అలాగే వార్డులో ఉన్న ప్రజాసమస్యల తెలియజేయుటకు హెల్ప్‌లైన్ ఫోన్‌నంబర్ 94401 25400ని ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్టిక్కర్లను ఆవిష్కరించారు. ప్రజలు తమ సమస్యలను ఫోన్ నెంబర్‌కు తెలియజేసిన సమస్య పరిష్కారం కోసం నిర్మిత గడువులోపు పరిష్కరిస్తామని తెలిపారు. తిరుపతి గ్రీన్‌పార్క్ అపార్ట్మెంట్‌లో ఉన్న రోడ్డు సమస్యను డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యే భూమన్ కరుణాకర్ రెడ్డి డిప్యూటీ మేయర్ అభినయ రెడ్డి చొరవతో పరిష్కరించారని, గ్రీన్ పార్క్ జాయింట్ కమిటీ సెక్రటరీ శివ నాగరాజు తెలిపారు. ఎమ్మెల్యే , మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, అభినయ రెడ్డి 14 అవార్డు కార్పొరేటర్ తామర్ల రమేష్ శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

సిఎం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు..

డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి క్రైస్తవులకు ఇచ్చిన మాటని నిలబెట్టుకోవడం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్రంలో అనేక పథకాలు కొనసాగిస్తూనే పాస్టర్ల గౌరవవేతన విషయంలో కూడా చొరవ చూపించి రెండవవిడత దరఖాస్తు చేసుకున్న పాస్టర్లకు వారి ఖాతాలలో ఒకేసారి రూ.20వేలు జమ చేయడం అభినందనీయమని అన్నారు. ఇందుకు కషిచేసిన సాంఘిక సంక్షేమ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జునకి కృతజ్ఞతలు తెలిపారు.

కేసులు పెట్టి 'కండువాలేసుకోమన్నారు'



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: అక్రమ కేసులు పెట్టి వైసీపీ కండువాలేసుకోమన్నారని మన్నవరం టీడీపీ నేతలు ఆరోపించారు. పార్టీలో చేరితే కేసులు మాఫీ చేస్తామంటూ బంపరాఫర్లు సైతం ఇచ్చారనీ, రాంబాబు కుటుంబంపై వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలని స్పష్టం చేశారు. టీడీపీ నేత రాంబాబు వర్గీయులు చెంచుమోహన్ నాయుడు, సుబ్బారామయ్య సోమవారం స్థానిక శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాంబాబు, ఆయన అల్లుడు రంగినేని చెంచయ్య నాయుడు కుటుంబంలో అందరూ విద్యావంతులేనని చెప్పారు. వారు యువత ఎదుగుదలకు తోడ్పాటునందిస్తారే తప్ప చెడు వ్యసనాలకు బానిసలు చెయ్యలేదని వివరణ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మన్నవరం, చుట్టుపక్కల గ్రామాల్లో నాటు సారా తయారీ, విక్రయాలు జోరందుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలపై ఎమ్మెల్యేను నిలదీస్తే అక్రమ కేసులు పెట్టే నీచ సంస్కృతికి వైసీపీ నేతలు దిగజారారని విమర్శించారు. మా ఊరోళ్లతో కాకుండా పక్క మండలంలోని వాళ్ళతో సైతం అట్రాసిటీ కేసులు పెట్టించే స్థాయికి దిగజారిపోయారని వాపోయారు. అక్రమ కేసులు ఎత్తేయాలంటే వైసీపీ కండువాలు కప్పుకోవాలనే రాజీ ధోరణికి రావడం సిగ్గు చేటన్నారు. ఎనభై ఏళ్ల వయసున్న తాను 50 ఏళ్ల మన్నవరం రాజకీయ చరిత్రకు సాక్షీభూతంగా నిలుస్తాననీ, ఏనాడూ ఎన్నికల్లో అవకతవకలు చోటు చేసుకోలేదని మాజీ సర్పంచ్ సుబ్బారామయ్య తెలిపారు. మన్నవరంపై రాజకీయంగా పట్టునిలుపుకోవాలనే లక్ష్యంతో ఈ తరహా ఘటనలకు అధికారపార్టీ పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ఎన్నికుట్రలు చేసినా, ప్రలోభాలు పెట్టినా తాము ఆ పార్టీ కండువాలు కప్పుకునేది లేదని, ప్రాణం ఉన్నంతవరకు టీడీపీలోనే ఉంటామని స్పష్టం చేశారు. పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

అందరి కృషితో మండలాభివృద్ధి



ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిక: అందరి కృషితో మండలాభివృద్ధి జరుగుతుందని ఎంపీపీ సుబ్బలక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని పలు సమస్యలను అధికారుల దష్టికి తీసుకెళ్లారు. అధికారులు స్పందిస్తూ మండలంలో ఎంపిటీసీలు, సర్పంచులు సూచించిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహాశీల్దారు భార్గవి, ఎంపీడీవో నరసింహారవు, మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ ఉగ్గుమూడి సంధ్య, మండల ఉపాధ్యక్షులు మునికష్ణారెడ్డి, మునెమ్మ, ఎంపిటీసీలు చందన, వరలక్ష్మి, రమణమ్మ, రవి, పుట్టయ్య, కోఆప్షన్ మెంబర్ ఇమామ్‌బాషా, అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

19న రైతు బజార్ ప్రారంభం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఈనెల 19వ తేదీన గూడూరు పాత బస్టాండ్ సెంటర్ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన రైతు బజార్ భవనాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు తెలిపారు. సోమవారం గూడూరు పట్టణంలోని సొసైటీ ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యే నివాసంలో గూడూరు ఏఎంసీ చైర్ పర్సన్ యమునమ్మ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు మాట్లాడుతూ రూ.1.15 కోట్లతో అన్ని వసతులతో నిర్మించిన రైతు బజార్ ఈనెల 19 నుండి ప్రజలకు అందుబాటులో వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర చైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మ , వైసీపీ సీనియర్ సీనియర్ నాయకులు బత్తిని విజయ కుమార్, కోడూరు మీరారెడ్డి, నాయకులు కొట్టు గోవర్ధన్, మనుబోలు కష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

విజిఆర్ – 3 ఎడి నాగార్జున్‌సాగర్ ఫోటో

ఈ-క్రాప్ బుకింగ్ తప్పనిసరి



ప్రజాశక్తి -వెంకటగిరి: మన రైతులు తప్పనిసరిగా ఈక్రాప్ నమోదు చేసుకోవాలని వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరక్టర్ నాగార్జునసాగర్ రైతులను కోరారు. సోమవారం స్థానిక ఏడీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. వరి సాగు అధికంగా ఉందని.. గిట్టుబాటు ధరలు రావాలన్నా, ప్రభుత్వం కొనుగోలు చేయాలన్న ఈక్రాప్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. రైతు భరోసా కేంద్రాల్లో యూరియా కొరత లేకుండా రైతులకు ఇస్తున్నామన్నారు. పంట తెగుళ్ల నివారించడానికి పురుగు మందులు కావాల్సిన వారికి రెండు మూడు రోజుల్లో రైతు భరోసా కేంద్రాలకు తెప్పించి ఇస్తామన్నారు. కౌలు రైతులకు, కౌలు భూముల రైతులకు కౌలుదారు ద్రవీకరణ పత్రాలు అందిస్తున్నామన్నారు. బీడు భూముల్లో జీలగ, జనము, పిల్లి పెసర్లు వంటి పచ్చిరొట్ట విత్తనాలను ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలలో 50 శాతం సబ్సిడీతో ఇస్తున్నట్లు తెలియజేశారు.

శ్రీవిద్య డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ







ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : ఎస్వీ యూనివర్సిటీ విడుదల చేసిన బీఎస్సీ ఐదో సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలో శ్రీ విద్యా డిగ్రీ కాలేజీ విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో అత్యున్నత మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం.మాణిక్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎస్సీ గ్రూప్ లో ఆర్.మౌనిక 9.49, మేరీ ప్రతిభ 9.31, పి.రేవతి 9.09, ఎం.ఎన్.వనిత 9.03, ఎస్.శోభన 9.01, ఎస్.ఇందు శ్రీ 9.0 మార్కులు సాధించారు. 82 మంది డిస్టింక్షన్ మార్కులు సాధించినట్లు తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ జి ఉమామహేశ్వర్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు.








పరిచయం లేని వారితో అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి -గూడూరు: ప్రజలు తమ ఇళ్ల వద్ద సంచరించే కొత్త వ్యక్తులతో అప్రమత్తంగా వ్యవహరించాలని గూడూరు రెండో పట్టణ సీఐ వెంకటేశ్వరరావు సూచించారు. హైటెక్ మోసగాళ్లు ప్రభుత్వ సిబ్బందిగా ప్రజలకు మాయమాటలు చెప్పి ఇళ్లల్లోకి వచ్చి చోరీలకు, మోసాలకు పాల్పడుతున్నట్లు సమాచారం వచ్చిందన్నారు.

అధికారులు సమన్వయంతో

బహిరంగ సభను విజయవంతం చేయాలి






ప్రజాశక్తి-వెంకటగిరి: ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంకటగిరిలో ఏర్పాటు చేసే బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించనున్న సందర్భంగా ఏర్పాట్లను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చే వాహనాల పార్కింగ్ కోసం ఊరి బయట ఏర్పాటు చేస్తున్న పార్కింగ్ తనిఖీ చేశారు. అనంతరం పబ్లిక్ మీటింగ్ ప్రదేశాన్ని పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పోలీస్ అధికారులు బందోబస్తు నిర్వహణ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇరిగేషన్ సీఈ వెంకటరమణ, ఈఈ రాధాకృష్ణ, మునిసిపల్ కమిషనర్ వెంకటరామయ్య, తహాశీల్దారు పద్మావతి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఆర్అండ్‌బి అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : ఈనెల 21వ తేదీన వెంకటగిరిలో జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సభను విజయవంతం చేసేందుకు నియోజకవర్గ పరిధిలోని నాయకులు కార్యకర్తలు వైసిపి అభిమానులు తరలిరావాలని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు . తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని సొసైటీ ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యే నివాసంలోఎమ్మెల్సీ కళ్యాణ్ , ముఖ్య నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు నియోజకవర్గం పరిధిలోని నాయకులు సమన్వయంతో వెంకటగిరి సభకు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతన్న నేస్తం ఐదో విడత పంపిణీ కార్యక్రమానికి ఈనెల 21వ తేదీన వెంకటగిరికి వస్తున్నారని తెలిపారున. స్వచ్ఛఆంధ్ర చైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మ, వైసీపీ సీనియర్ నాయకులు కోడూరు మీరా రెడ్డి , బత్తిని విజయ కుమార్ ఏ.ఎం.సి చైర్ పర్సన్ యమునమ్మ , కొట్టు గోవర్ధన్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోట: గూడూరు డివిజన్ ప్రజలందరూ నేదురుమల్లి కుటుంబ సభ్యులు లాంటి వారని తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కోట మండలంలోని విద్యానగర్ నేదురుమల్లి సుబ్బరామిరెడ్డి కళా భవన్ లో గూడూరు డివిజన్ కు చెందిన చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లోని వైసీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. వెంకటగిరిలో 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వస్తున్న నేపథ్యంలో కార్యక్రమానికి ప్రతిఒక్కరూ పాల్గొనాలని కోరారు. తిరుపతి పార్లమెంటు సభ్యులు గురుమూర్తి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కలిసికట్టుగా కషిచేసి రానున్న ఎన్నికల్లో రెండోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మేరిగ మురళీ, వైసీపీ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, ధనంజయరెడ్డి, నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, సంపత్ కుమార్‌రెడ్డి, దేవారెడ్డి, నాగూర్ రెడ్డి, వేమారెడ్డి షనీల్ కుమార్ రెడ్డి, షేక్.మొభీన్ బాషా, విజయసారధిరెడ్డి, కనుమూరు హరిచంద్రారెడ్డి, కోట, వాకాడు, చిట్టమూరు, చిలకూరు మండలాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా గంజి మాధవయ్య పుట్టినరోజు వేడుకలు



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మాజీ ఎంపీపీ, చిత్తూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య జన్మదినోత్సవాన్ని పుత్తూరులో సోమవారం ఘనంగా నిర్వహించారు. పుత్తూరు రూరల్, మున్సిపాలిటీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నంనాయుడు, రాష్ట్ర యువత మీడియా కోఆర్డినేటర్ డి జి ధనపాల్, పుత్తూరు పట్టణ టిడిపి రూరల్ పార్టీ అధ్యక్షులు డి.రవికుమార్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ ధనపాల్, రూరల్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాలాజీ, హాస్పిటల్ మాజీ ఛైర్మన్ మోహన్‌రాజు, తడుకు సర్పంచ్ బొబ్బిలి, రూరల్ మాజీ అధ్యక్షులు కరుణ యాదవ్, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాశక్తి-వెంకటగిరి: వెంకటగిరి పెరియవరంలోని డాక్టర్ వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రంలో 2వ రోజు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి 95వ వ్యవస్థాపక, సాంకేతిక దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా డా.బి.గోవిందరాజులు అధ్యక్షతన కే.వి.కే నుంచి లభించే వివిధ సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. శాస్త్రవేత్త డా.పి.నాగార్జున రెడ్డి రైతులకు పెసర, వేరుశనగ, చిరు ధాన్యాలలో అధిక దిగుబడి నిచ్చే రకాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.బి.విజయశ్రీ, డా.డి.తిరుపాల్, ఏపీ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీమతి. భాను, విద్యార్థిని, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

మరోసారి అవకాశం కల్పించండి



ప్రజాశక్తి-వెంకటగిరి: మరోసారి వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన 61వ జన్మదిన వేడుకలు తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ నగర్‌లోని తన నివాసంలో వేద పండితుల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కెవికె ప్రసాద్, టిడిపి మండల అధ్యక్షుడు పప్పు చంద్రమోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రామదాసు గంగాధరం, రాజగోపాల్ నాయుడు, పోలంరెడ్డి కోటిరెడ్డి, బీరం రాజేశ్వరరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కౌసల్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్థలాన్ని ఆక్రమించారని వినతి



ప్రజాశక్తి-గూడూరు: చిల్లకూరు మండలం నెలబల్లి రెట్టపల్లి గ్రామానికి చెందిన బాలిపాక పద్మావతి తన స్థలం ఆక్రమించారని సోమవారం గూడూరు ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందించారు. స్పందన కార్యక్రమంలో ఆర్డీవో ఎం.కిరణ్ కుమార్‌ను కలిసి తన స్థలాన్ని తిరిగి ఇప్పించాలని కోరారు.

వాణిజ్య సరళి వ్యవసాయంతో లాభాలు



ప్రజాశక్తి-రేణిగుంట: రైతులు వాణిజ్య సరళిలో వ్యవసాయం చేస్తే అధిక లాభాలు వస్తాయని రాస్ కేవీకే ఛైర్మన్, రాస్ జనరల్ సెక్రెటరీ వెంకటరత్నం స్పష్టం చేశారు. సోమవారం కరకంబాడి సమీపంలోని రాస్ కషి విజ్ఞాన కేంద్రంలో భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి 95వ వ్యవస్థాపక వేడుకలలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించి వ్యవసాయాన్ని వాణిజ్యసరళిలో చేస్తేనే రైతుకు ఆశించిన దిగుబడులు సాధ్యమన్నారు. తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, సహ పరిశోధనా సంచాలకులు డా.సి.రమణ, ప్రధాన శాస్త్రవేత డా.టి. ప్రతిమ, సీనియర్ శాస్త్రవేత్త కేవీకే హెడ్ డాక్టర్ శ్రీనివాసులు, ప్రధాన శాస్త్రవేత్త దనంజయ రెడ్డి, వ్యవసాయ సహ సంచాలకులు, గీతా రాణి, జిల్లా పట్టు శాఖ అధికారిణి, పుష్పలత, మండల ఉద్యాన ఆధికారిణి, శ్రీకాళహస్తి డివిజన్, డా.ఎస్.శ్రీనివాసులు రాస్ కషి విజ్ఞాన కేంద్రం, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్, కె.వి.కె శాస్త్రవేత్తలు డా. శ్రీలత, పద్మజ, సుధాకర్, దివ్య, రాము కుమార్, అనూషా, వివిధ ఇన్ పుట్ కంపెనీల ప్రతినిధులు 160 మంది రైతులు పాల్గొన్నారు.

అరాచక పాలన కనుమరుగు చేద్దాం



ప్రజాశక్తి-దొరవారిసత్రం: అరాచక పాలన కనుమరుగు కావాలంటే రాబోయే ఎన్నికల్లో టీడీపీని గెలిపించుకోవాలని.. జగన్ రెడ్డి పాలనకు చరమగీతం పాడాలని కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, తిరుపతి పార్లమెంటరీ అధ్యక్షులు నరసింహ యాదవ్, మాజీ రాష్ట్ర మంత్రి పరసా వెంకటరత్నం, తిరుపతి పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ తలపెట్టిన భవిష్యతుకు గ్యారంటీ బస్సు చైతన్య యాత్ర మండల పరిధిలోని తనియాలి గ్రామంలో సాగింది. పనబాక లక్ష్మి మాట్లాడుతూ గత తెలుగుదేశం పాలన చూశారు.. నేటి పాలకుల అరాచకాలు చూస్తూనే ఉన్నారు.. ప్రభుత్వాన్ని మార్చడానికి అందరూ సహకరించాలని.. ఈసారి గట్టి గుణపాఠం చెప్పక తప్పదని తెలిపారు. అనంతరం గ్రామంలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కావాలంటే చంద్రబాబు ప్రభుత్వమే రావాలని పనబాక సూచించారు. మట్టి మాఫియా అరాచకాలు అధిక మయ్యాయి, ఇసుక అక్రమ రవాణా విచ్చలవిడిగా జరుగుతోంది, వాటిని నియంత్రించే అధికారి కనిపించడం లేదు.. న్యాయం అడిగితే దోషిగా చూస్తున్నారు. ఇలాంటి ప్రభుత్వానికి చెక్ పెట్టడంలో ఓటర్లే ప్రధాన పాత్ర పోషించాలని ఆమె కోరారు. పరస వెంకటరత్నం వైసీపీ ప్రభుత్వ పాలనకు ముగింపు పలికే రోజులు దగ్గర పడుతున్నాయని అన్నారు. నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అందరం యుద్ధం చేసే రోజులు దగ్గరపడ్డాయి. ప్రజలకు సుభిక్ష పరిపాలన కావాల నుకుంటే కలిసికట్టుగా పనిచేసే తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. నాయుడుపేట, పెళ్లకూరు, దొరవారిసత్రం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు ఎస్సీ సెల్ అధ్యక్షులు జకరయ్య, మైనార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం అధ్యక్షులు షబ్బీర్, మాజీ ఎంపిటీసీ ఉదయ్ కుమార్, సూళ్లూరుపేట, తడ మండలాల పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు రవీంద్ర నాయుడు, నాగేంద్ర నాయుడు, కష్ణమూర్తి, ప్రసాద్ నాయుడు, రవి నాయుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీవీ నాయుడు, తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షులు సుగుణ, చక్రాల ఉష తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలోను కడప రాజకీయం'

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి శాంతి భద్రతల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని.. రాష్ట్రంలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని తిరుపతి పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి ఓ ప్రకటనలో వైసిపి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ఇటు అధికారులను అటు వైసిపి నాయకులను అక్రమ వసూళ్లకు, కబ్జాలకు రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తూ అధికారులు, వైసీపీ నాయకులు ఒకరిపై ఒకరు చేయి సాధించేందుకు వారి మధ్య వర్గ విభేదాలు ఏర్పడి ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటూ సూళ్లూరుపేట పట్టణాన్ని రావణ కాష్టంగా మార్చి పేట ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. తిరుపతి జిల్లాలో సూళ్లూరుపేట నియోజకవర్గం ప్రశాంతమైన రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ గా ఉండేదని స్థానిక శాసన సభ్యులు ఎన్నికైనప్పటి నుండి సూళ్లూరుపేట నియోజకవర్గంలో కడప రాజకీయాన్ని ప్రోత్సహిస్తూ గ్రావెల్, ఇసుక, మాఫియాలను కొమ్ము కాస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతూ.. అక్రమ వసూళ్లకు సహకరించని సొంత పార్టీ నేతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ సొంత పార్టీలోనే వర్గ విభేదాలు సష్టించి తన వర్గానికి మాత్రమే సహకరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ ప్రశ్నించే వారిపై కక్ష సాధింపు చర్యలు పాల్పడున్నారని, కొద్దిరోజుల క్రితం పార్టీ ఆవిర్భావం నుండి సోషల్ మీడియా కార్యకర్తగా పనిచేసిన వ్యక్తిని పోలీస్ స్టేషన్ పిలిపించి కొట్టించారని, అదే విధంగా పట్టణ కోఆప్షన్ సభ్యుడు సూళ్లూరుపేటలో సాగుతున్న మాఫియాలకూ కొమ్ముకాస్తున్న అధికారులను ప్రభుత్వాన్ని ప్రశ్నించి నందుకు కక్ష సాధింపు చర్యలు పాల్పడ్డారని స్థానిక శాసనసభ్యులు పనితీరుతో సొంత పార్టీ నేతలే విసుకు చెందుతున్నారని ఆయన విమర్శించారు. సూళ్లూరుపేటలో ఇటీవల వైసిపి నాయకులు,అధికారుల మధ్య,వర్గ పోరు తారా స్థాయికి చేరిందని ఒకరిపై ఒకరు విమర్శలు దాడులు చేసుకుంటూ ఉంటే సామాన్య ప్రజలకు వైసిపి ప్రభుతం ప్రజల ఆలోచనలను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. తెలుగు దేశం పార్టీపై విమర్శించే చోట నాయకులు ప్రభుత్వ భూములను చెరువులను కబ్జా చేస్తున్నా.. అధికారులు, నాయకులు పట్టించుకోవడం లేదని.. వైసీపీ నాయకులు ఆర్థిక లావాదేవీల విషయంలో అక్రమ సంపాదన పంచుకోవడంలో వర్గ విభేదాలు లేకుండా ఏకమై పంచుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అభివద్ధి సంక్షేమం పరుగులు తీయాలన్నా తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని.. ఎలక్షన్లలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపడు తుందని వేనాటి సతీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు
I.A. No. 568 / 2022, O.S.NO. 37 / 2021
పరసా వెంకటకృష్ణయ్య ....పిటిషనర్
Vs
1.మేరిగ నందకుమార్ (Died)
2. మేరిగ నారాయణ ప్రియ భర్త లేట్ నందకుమార్
3.మేరిగ ప్రియాంక తండ్రి లేట్ నందకుమార్
4. మేరిగ మౌనిక తండ్రి లేట్ నందకుమార్
5. మేరిగ తేజేష్ తండ్రి లేట్ నందకుమార్
మైనర్ అయినందున సహజ సంరక్షకురాలు తల్లి మేరిగ నారాయణ ప్రియ ....రెస్పాండెంట్లు

నోటీసు

సదరు నెంబరు దావాలో ఒకటవ ప్రతివాది మరణించినందున ఐదవవారు మైనర్ అయినందున రెండవవారైన మిమ్ములను ఐదవవారికి గార్డియన్‌గా కోరుచూ పిటిషన్ పెట్టి యున్నందున మీకు ఆక్షేపణలున్న యెడల తేది.31-07-2023న ఉదయం 10గంటలకు కోర్టులో హాజరై తెలుపుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు,
నావూరు మస్తానయ్య,
పిటిషనర్ అడ్వకేటు,గూడూరు, తిరుపతి జిల్లా

గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు
I.A. No. 569 / 2022, O.S.NO. 37 / 2021
పరసా వెంకటకృష్ణయ్య ....పిటిషనర్
Vs
1.మేరిగ నందకుమార్ (Died)
2. మేరిగ నారాయణ ప్రియ భర్త లేట్ నందకుమార్
3.మేరిగ ప్రియాంక తండ్రి లేట్ నందకుమార్
4. మేరిగ మౌనిక తండ్రి లేట్ నందకుమార్
5. మేరిగ తేజేష్ తండ్రి లేట్ నందకుమార్
మైనర్ అయినందున సహజ సంరక్షకురాలు తల్లి మేరిగ నారాయణ ప్రియ ....రెస్పాండెంట్లు

నోటీసు

సదరు దావా నెంబరులోని ఒకటవ ప్రతివాది మరణించినందున మిమ్ములను వారసులుగా చేర్చమని కోరుచూ పిటిషన్ దాఖలు చేసినందున మీకు ఆక్షేపణలున్న యెడల తేది.31-07-2023న ఉదయం 10గంటలకు పైకోర్టులో హాజరై తెలుపుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు,
నావూరు మస్తానయ్య,
పిటిషనర్ అడ్వకేటు,
గూడూరు, తిరుపతి జిల్లా

యువకుడి అనుమానాస్పద మృతి



ప్రజాశక్తి-నాయుడుపేట: గ్రీన్ టెక్ పరిశ్రమలో పనిచేస్తున్న కిన్నెర నాగేంద్ర సోమవారం అనుమానాస్పదంగా మృతి చెందాడు. వెంకటగిరికి చెందిన నాగేంద్ర మృతిచెందడంతో నాయుడుపేట పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ నరసింహారావు, ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. సీఐటీయూ మేనకూరు క్లస్టర్ కన్వీనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కంపెనీలోని సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించి కార్మికుడి మతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. మతుడి కుటుంబానికి రూ.20 లక్షలు నష్టపరిహారం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

చైతన్య రథయాత్రను విజయవంతం చేయండి



ప్రజాశక్తి-కోట: చిల్లకూరు మండలంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ నేతృత్వంలో జరుగనున్న భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్రను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ పిలుపునిచ్చారు. కోట పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోకొర్ల మధుయాదవ్, షేక్ షంషుద్దీన్, దారా సురేష్, షేక్ బాబు, మోహన్, తల్లం శ్రీనివాసులు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహంలో అన్నదానం



ప్రజాశక్తి - గూడూరు రూరల్ : గూడూరు పట్టణంలోని గమళ్లపాలెం ప్రాంతంలోని మెప్మా, మున్సిపాలిటీ సౌజన్యంతో నిర్వహిస్తున్న మై ఫ్రెండ్స్ అసోసియేషన్ వసతి గహం, గాడ్‌గ్రేస్ వసతి గహాల్లో మయూరి శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కంటే అన్నదానం గొప్పదన్నారు. ప్రతిఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని తెలిపారు.

బాలాయపల్లిలో కురుగొండ్ల జన్మదినం



ప్రజాశక్తి-బాలాయపల్లి: మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ 61వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు.మండల పార్టీ అధ్యక్షులు రాయి మస్తాన్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి కూను శ్రీహరి, క్లస్టర్ ఇన్‌ఛార్జి రాయిసత్యం నాయుడు, నాయకులు రామచంద్ర నాయుడు, దాసరి కోటేశ్వరరావు, వెంకటకష్ణమనాయుడు, ఆది వెంకటకృష్ణారెడ్డి, కాట్రగుంట మురళీ, మద్దూరు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు గూడూరు
O.S.NO. 35 / 2023
Between:
స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, గూడూరు మెయిన్ బ్రాంచి (Rep. by its Chief Manager Manager) ....వాది
And
1. పొలిచర్ల వెంకటసుబ్బయ్య
2. బండి నాగరాజారావు .....ప్రతివాదులు

ప్రతివాదులకు నోటీసు

1. పొలిచర్ల వెంకటసుబ్బయ్య, తండ్రి సుబ్బరాయుడు, C/o డివిజన్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఆపరేషన్స్ APSPDCL నెల్లటూరు గ్రామం, గూడూరు మండలము, తిరుపతి జిల్లా.

పై కోర్టులో వాది మీమీద బాకీ నిమిత్తము దావా వేయగా, దీనిలో ప్రతివాదులకు నోటీసు నిమిత్తము 08-08-2023 (మంగళవారము) తేదికి వాయిదా వేసియున్నారు. కావున మీరు గాని మీ తరుపు లాయర్‌పై కోర్ట్‌లో ఉదయం 10.30 గంటలకు పై తేదిన హాజరు కావలయును. లేనియెడల మీ మీద పరోక్ష తీర్మానము జరుపబడును.

పొదలకూరు,
17-07-2023 ఇట్లు,
కె. నరేష్, M.A. L.L.B.,
వాది తరుపు న్యాయవాది

గౌరవశ్రీ గూడూరు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
H.M.O.P.NO.148/2022
గాజులపల్లి లక్ష్మి
@చినకామన లక్ష్మి ......పిటీషనరు
Vs
గాజులపల్లి చంద్రశేఖర్ రెడ్డి ....రెస్పాండెంటు

టు, గాజులపల్లి చంద్రశేఖర్ రెడ్డి, S/o వెంకటరామిరెడ్డి, డోర్‌నెం.8-69, కైకాలవారివీధి, కొత్తపేట, శ్రీకాళాహస్తి, తిరుపతి జిల్లా,

పై తెల్పిన పిటీషనరు తన భర్త అయిన రెస్పాండెంటు వద్ద నుండి విడాకులు కోరుచూ పైకోర్టులో పిటిషన్ వేసినందున రెస్పాండెంటు అయిన మీరు నోటీసులు తీసుకొనక తప్పించుకొనుచున్నారు. కావున రెస్పాండెంటు యొక్క నోటీసు కొరకు పై కోర్టులో తేది.25-07-2023న వాయిదా ఉన్నది. కావున మీరు పై తేదిన పై కోర్టులో ఉదయం 10-30 గంటలకు హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనవలయును. లేనియెడల పై కోర్టు వారు పై కేసును మీకు వ్యతిరేకంగా తీర్పును ఇచ్చెదురు.

వాయిదా :25-07-2023

ఇట్లు,
పసల చెంగయ్య, B.Com., LLB.,
పిటిషనరు తరపు న్యాయవాది,
నాయుడుపేట, సెల్ :7382020663